# కిట్టీ

మెట్లపల్లి కామేశ్వరశర్మ



ఆ జనవరి ఒకటవ తేదీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు — అని భావించాడు మాధవరావు.

ఆ రోజు—

తనొక ఘనమైన కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నాడు.

చిరకాలంగా తన చేత గడ్డి తినిపించి డబ్బు చేసుకున్న హోటలు వాడికి గడ్డి పెట్టబోతున్నాడు. జగవాడు తనవని భావించే హక్కుల్ని (ఉదా: స్క్వేర్ చెస్) క్రమక్రమంగా అక్రమంగా తమవి చేసుకుంటున్న మహిళాలోకానికి చెప్పుదెబ్బ కొట్టబోతున్నాడు.

స్వయం పాకం చేసుకోబోతున్నాడు.

నాందిగా క్రిందటి రాత్రే తళతళలాడే కొత్త స్టీలు గిన్నెలో పాలు తోడుపెట్టి సంతృప్తిగా కళ్ళు మూశాడు. సదరు ఒకటవ తేదీన—

నూతన సంవత్సరపు విశ్వయాలలో మొదటి దానిని తంచనగా అనుభవిస్తూ తెల్లవారు జామున ఆరున్నరకే మేల్కొని సగర్వంగా కళ్ళు తెరవబోయాడు.

ఆతర్వాత ఏం జరిగిందో తెలుసుకునే ముందు—

కిట్టి గురించి తెలుసుకోటం చాలా అవసరం.

ఒకానొక ఇంజనీరు గారికి జానకి అనే చక్కటి కూతురుంది. ఆ కూతురికి ఒక పెంపుడు పిల్లి వుంది. దాని పేరే కిట్టి.

పుట్టి పెరిగింది మొదలు కిట్టి జానీతోనే సహవాసం చేసింది. పూర్వజన్మ వాసన వల్లనండీ, లేక జానీ (జానకి) ప్రభావం వల్లనండీ—కిట్టికి సభ్యత అంటే చచ్చేటంత ఇష్టం.

అయితే, ఎంతవారికీ జీవితం ఒక్కతీరుగా వడవదు. డిశంబరు 31వ తేదీ కిట్టి జీవితం ఒకకొత్త మలుపు తీసుకుంది. ఆరోజు జానీ వాళ్ళు ఉన్న ఊరు ని ప్రవేశ పెట్టగానే, కిట్టికి ఆ ఇంటితోనూ, మనుషులతోనూ ఋణం తీరిపోయింది. నిప్పు మంచినీళ్ళు కూడా ముట్టకుండా, ఉన్నది ఉన్నట్లు ఆ ఇంటి నుంచి బయల్దేరి విశాల విశ్వంలోకి అడుగు పెట్టింది.

అదృష్టమో, దురదృష్టమో గాని విశాల విశ్వం కిట్టికి సరిగ్గా మాధవరావు పాలు తోడు పెట్టిన గిన్నె దగ్గర ఆగిపోయింది. పరకడపుకో బయల్దేరటం వల్ల నైతేనేం లేక అప్పటికి పన్నెండు కొట్టటం వల్ల నైతేనేం కిట్టి ఆకలితో నకనకలాడుతోంది. అయితే కిట్టికి ముందే చెప్పినట్లు సభ్యత అంటే చచ్చేటంత ఇష్టం. పరులసొమ్ము పూచికపుల్లయినా ముట్టుకోటం సభ్యత కాదని తెలుసు. అలాగే ఒకవేళ పరిస్థితుల ప్రభావం వల్ల ముట్టుకున్నా వెంటనే క్షమార్పణ చెప్పుకోటం సభ్యత అనికూడా తెలుసు. అందుకే ప్రస్తుతానికి కళ్ళు మూసేసుకుని క్షుద్బాధ చల్లార్చుకుంది. అక్షణం నుంచీ భరించని పశ్చాత్తాపంతో మాధవరావు ఎప్పుడూ కళ్ళు తెరుస్తాడా? ఎప్పుడు క్షమార్పణ చెప్పుకుందామా? అని ఎదురు చూస్తోంది?

లేచే భూ మాధవరావు.

**అరున్నర కొడుతుంటే..**

తన జీవిత చరిత్రలో సువర్ణ ఘట్టాన్ని తేబోతున్న నూతన సంవత్సరపు ప్రథమ దర్శనం ఎంత అందంగా ఉంటుందో చూద్దామన్న కుతూహలంతో కళ్ళు తెరిచాడు.

"ఎక్స్ క్యూస్మియాన్ మియావ్!.." పరుగున వచ్చిన కిట్టి క్షమార్పణ చెప్పుకోబోయింది. కోబోయిన మరుక్షణంలో తనకి కూడా అవియం త్రిత పేశీ కండరాలిమర్చిన సృష్టికర్తకి ధన్యవాదాలర్పించింది.

ఎందుకంటే మృత్యువులా శరవేగంగా తన వైపు దూసుకొచ్చిన పేపర్ వెయిట్‌ని వెంట్రుక వాసిలో తప్పించుకోగలిగింది వాటి ప్రభావం వల్లనే.

అయితే కిట్టి ఎంత తప్పుకున్నా, ఆ పేపర్ వెయిట్‌కి మాత్రం ఒక ప్రత్యేకమైన దీక్ష వుంది.

దానికి రామబాణంలా ఒకమారు ప్రయోగించబడిన తర్వాత వృథాపోవటం అన్నది ఆక్షణం వరకూ అలవాటు లేదు. అందుకే ఈ ఘట్టాన్ని ఆశ్చర్యంగా తిలకిస్తున్న అమాయకమైన బెల్జియం గ్లాసు అద్దాన్ని ఢీకొని క్షణంలో పొడి చేసింది.

మాధవరావు కోపంతో కాఫీ విస్తుపోయింగా విసుక్కొట్టాడు.

పిల్లి దుశ్శకునమే! సందేహంలేదు లేకపోతే ఎదవైన మరుక్షణంలో విక్షేపం లాంటి శబ్దం పాపం కాదు. అనుకున్నాడు మాధవరావు పెంకులు పోగుచేస్తూ.

ముఖాన్ని పెరికలు దిప్పి చూపించేది. సన్నని తన మీసాన్ని నిర్దుష్టంగా చూపించలేనిదీ అయిన పాత అద్దంతో పాత సంవత్సరంతో పాటు తెగతెంపులు చేసుకుని, యందార్థవాదిలాంటి కొత్త అద్దాన్ని ఎంతో మనసు పడి క్రితం రోజే కొన్నాడు. పెంకులు పోగుపెట్టి ఉసూరుమన్నాడు మాధవరావు.

కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న సుముహూర్తంలో పరుసపిల్లి ఎదురవటం మాట అటుంచినా నికేసంలాంటి అద్దాన్ని పొట్ట పెట్టుకుని ఏడేళ్ళ శని గాలంటి చెయ్యటం మాత్రం సహించలేకపోయాడు.

అందుకే క్రిందపడ్డ పేపర్ వెయిట్‌ని మరోసారి చేతులకి తీసుకుని చుట్టూ చూశాడు మాధవరావు.

అపరిచితుల పట్ల అతని అసభ్య ప్రవర్తనకి ముందు నిర్ఘాంతపోయినా, ఈలోగా మనసేమైనా మారిందేమోనన్న ఆశతో కిట్టి కిటికీ లోంచి అతనిని గమనిస్తోంది.

అది కంటబడ్డ మరుక్షణంలో మాధవరావు చేతిలోని పేపర్ వెయిట్ ఆ దిశగా లంఘించింది.

ఎంత ఆశ పడుతున్నా తన జాగ్రత్తలో తను ఉన్న కిట్టి అతి లాఘవంగా తప్పుకుంది.

వెనుకంజ గిటని ఆ పేపర్ వెయిట్ మాత్రం అదే వేగంతో కిటికీ లోంచి పక్కింటి పెరటి వైపు దూసుకుపోయింది.

ఇక్కడ దాని దీక్ష గురించి పైన పేర్కొన్న ఒక్క ఉదాహరణ దృష్టిలో ఉంటే మరో మాటు ఏదో ప్రాణి దానికి బలి అవబోతోందని వూహించటం ఏమంత అనుచితం కాదు.

మాధవరావు కూడా సరిగ్గా అలాగే వూహించాడు!

అందుకే మరుక్షణంలో దడదడలాడుతున్న గుండెతో మంచమెక్కి నిండా ముసుగుపెట్టి కదలకుండా పడుకున్నాడు!

పక్కింటి పెరట్లో బాదంకాయలు కొట్టటానికి సరైన అర్హతలున్న రాయి కోసం వెతుకుతున్నాడు పదేళ్ళ బాబు. ఎంత పేపరు వెయిటైనా అటువంటి వాటి కోసం ఆ వాయులకి మరోసారి రాకుండా తన యావచ్ఛక్తితో ఒక పసివాణ్ణి ఢీకొనేటంత రాతిగుండె కాదు దానిది. అందుకే ఆ పక్కనె జాగ్రత్తగా వాలింది. బాబు కెవ్వున కేక వేశాడు. ఎందుకంటే అటువంటి అర్హతలున్న రాయి తనని వెతుక్కుంటూ రావటమన్నది ఆ పసివాడికే సంభ్రమాన్ని కల్గించింది. దానిని తీసి సంతోషంగా జేబులో పెట్టుకున్నాడు బాబు.

పండగ పూటా, అద్దంతోపాటు, అందమైన పేపరు వెయిట్ చెయ్యి జారిపోవటమన్నది నిజంగా బాధపడవలసిన విషయమే.

కానీ మాధవరావు ప్రస్తుతానికి అలాంటి వాటిని లక్ష్యపెట్టే స్థితిలో లేడు!

పాడు శకునాల పాలయి పోయిన మొదటి ముహూర్తాన్ని వదిలేసి మరో గంట తర్వాత మరోదాన్ని ప్రయత్నించి చూడబ తున్నాడు! దుప్పటి తొలగించి భయంభయంగా కళ్ళు తెరువబోతున్న మాధవరావు హెచ్చుని ఎవడో ఒకడు తప్పక తుమ్ముతాడని అంతరాత్మ హెచ్చరిస్తోంది.

కానీ అతను మంచం మీది నుంచి దుమికిన వేగం వల్లనైతనే, లగ్న బలం వల్లనైతేనే, ఆక్షణంలో అటువంటిదేది జరుగలేదు.

జరగకపోవటం అతనికి శుభశకునమైనంత ఆనందాన్ని కల్గించింది. దాని వల్లనే బోణీ రోజునే బోసిగా ఎదురైన పెరుగు గిన్నెని చపి తమాయించుకోటమే కాక తన కార్యక్రమాన్ని ధైర్యంగా కొనసాగించ గలిగాడు.

రెండోసారి పే. వె. ని. తప్పించుకున్న క్షణం నుంచీ ఇటు కిట్టీ మనసు పరిపరి విధాల పోతోంది.

నకనక లాడుతున్న కడుపుతో అమితంగా ఇలా పయనిస్తున్న సమయంలో తళతళ లాడుతున్న పెరుగు గిన్నె ఇచ్చిన ఆహ్వానం, దాని సహృదయతా కిట్టీని ముగ్ధురాల్ని చేసినై. జానీని వదిలేసిన దిగుల్ని, జీవితం మీద వైరాగ్యాన్ని సుబ్బరంగా తుడిచి వేసినై. ప్రథమ వీక్షణంతోనే ఏర్పడ్డ ఆ నేస్తాన్ని సత్సాంగత్యాన్ని ఒదులుకోటానికి కిట్టీ మనసు ఒప్పలేదు.

కానీ ఇటు మాధవరావు ప్రవర్తన—ముఖ్యంగా, ఆ పే. వె. రెండోసారి నిర్దాక్షిణ్యంగా తనవైపు లంఘించిన పిదప అందుకు పూర్తిగా విరుద్ధమైన ఆలోచనలని కలిగిస్తోంది. ఎంత సభ్యత ఉన్నా జీవితంలో అసభ్యత నెదుర్కోవటం కిట్టీకిది మొదటి సారి కాదు. నిజానికి, టైగర్‌తో గడిపిన బహుకొద్ది నెలల్లో కిట్టీ కావలసినంత అసభ్యతని అనుభవించింది. కానీ ఈ మాధవరావు ప్రవర్తన ముందు టైగర్, మిట్ట మధ్యాహ్న సూర్యుడి ముందు వెలిగించుకున్న అగ్గిపుల్లలా వెలవెలబోతోంది.

అరె! దేవుని సృష్టిలో జీవికీ జీవికీ పడుపోవటం సహజం! కాదనలేదు. దానిని తను సానుభూతితో తప్పక అర్థం చేసుకోగలదు. కాని కంటబడిన మొదటి క్షణంలోనే, అవతలి వాళ్ళ మనస్తత్వం సరిగ్గా అవగతం కాకమునుపే పెద్దసైజు పేపరు వెయిట్లు శరవేగంగా విసిరేటంత అర్థంలేని విరోధం ఎందుకు కంగారులో తలబద్దలు కొట్టుకున్నా తెలియటేదు. నిజానికి తను అతని నిద్రని పాడు చేసింది లేదు. పైగా నిద్ర లేచేంతవరకూ చాలా ఓపికగా కూడా కూర్చుంది—లాభంలేదు! తను అటువంటి పోటువాళ్ళతో మెలగలేదు! తన చేతగాదు! తను పోవలసిందే! ఏమైనాసరే తను పోవాలి!

దీర్ఘంగా నిట్టూర్చి అడుగు ముందుకు వేయబోయిన కిటీ హఠాత్తుగా ఆగిపోయింది!

ఆ ఇంటిని ఆఖరు సారిగా చూడబోయిన కిట్టీకి మాధవరావు పాలు పోయించుకుంటున్న దృశ్యం కంటబడింది. స్టీలు గిన్నె! తన నేస్తం!

అదృశ్యం కిట్టీ మనసులో మరోసారి ఆలోచనలని రేపింది. గతరాత్రి ఆ స్టీలుగిన్నె సహృదయం, మంచితనం మరోసారి జ్ఞాపకం చేసింది. ఆ చెలిమిని వదిలేసి హృదయంలేని దానిలా, పిరికిదానిలా మహార్యుకారాలిలా పారిపోతావా అని పరిహాసమాడింది!

అంతే—

కిటీకి గర్వించదగిన తరతరాల తనవంశచరిత్ర—కీకారణ్యాల్ని గజగజ లాడించి వ్యాఘ్రాలు కొన్నిటికీ, జీవహింస మీద మోహం మొత్తటం, పశ్చాత్తాపంతో గ్రామాలకి వలస వచ్చి నియమాలతో నిగ్రహంతోను దేహాన్ని కృశింపజేసి పిల్లులుగా మారటం కళ్ళకి కట్టినట్లు కన్పించింది.

కిట్టీ చైతన్యం వచ్చింది!

ఏమైనాసరే! తానా స్టీలుగిన్నెని వదలదు! చచ్చినా వదలదు! వదలలేదు!

కిటీ ఆ నిశ్చయానికి వచ్చిన క్షణం ఎటువంటిదో గాని ఆ సంకల్పం మాత్రం మరి మారలేదు. మొదట కిట్టీకి ఎంత అసహ్యం వేసినా ఒక్కమంచి లక్షణం వల్ల కిటీకి క్రమక్రమంగా చాలా నచ్చాడు! తన నేస్తాన్ని తరచు కలుసుకోటానికి వీలుగా, వంట గదికి కనీసం ఒక దోవైనా తీసి ఉంచటం ఎటువంటి పరిస్థితుల్లోనూ మర్చిపోయేవాడు కాడు.

*　　　*　　　*

కాలగర్భంలో కొన్నిరోజులు కలిసిపోయినై!

సాధకబాధకాలన్నిటికీ ఓర్చి కిట్టీ అక్కడే స్థిరపడి పోయింది!

విసుగు చెందని విక్రమార్కుడిలా మాధవరావు స్వయం పాకం సాగిస్తూనే ఉన్నాడు ఆరోజు మామూలుగా పగలుపదింటికి వంటింటి దగ్గర కొచ్చింది కిట్టీ. ఆ సమయానికి పేపరు వెయిట్ల మీద పడవమ్మి మాధవరావు ఇంట్లో ఉండడని కిట్టీకి బాగా తెలుసు. కాని ఆరోజు ఎందుకోగాని స్టీలుగిన్నె దగ్గరకి ఆమార్గాన్ని సుగమం చేసే బుద్ధిమంతురాలైన కిటికీ కోసం శ్రమపడి వెతుక్కోవలసి వచ్చింది. తీరా వెతుక్కుని అందులోకి దూకేలోగా—

**కదలటానికి ఐద్ధకించే [illegible]**

తోలాకు మూలుగు లాంటి ధ్వని వెనుక వైపుగా వినిపించింది.

ఏమిటా అని వెనక్కి తిరిగిన కిటీ గుండె గతుక్కుమంది. క్షణకాలం భయంతో నిలువెల్లా వణికిపోయి, అసంకల్పిత ప్రతీకార చర్యవల్ల కిటికీలోకి దూకింది. దూకిన పిదప కిట్టీ గుండె కుదుట బడింది!

టైగర్ జాతికి చెందిన జీవి తన ప్రబల శత్రువు, తన వైపే దొంగ చూపులు చూస్తూ "గుర్ర్.." మంది.

"నీ పేరు?" అన్నట్లు చూసింది కిటీ.

"గుర్ర్..ర్ర్..ర్ర్" నోరు విప్పి చెప్పటానికి సందేహిస్తున్న ఆ కుక్క అణకువ, పోలీసు పట్ల జేబులు కొట్టే వాడు ప్రదర్శించే దీనమైన చూపులకీ దాని చూపులకీ గల సామ్యం కిట్టీని ఆశ్చర్యచకితురాల్ని చేసింది.

"నీ పేరు?" సాదరంగా అడిగింది కిట్టీ.

"రంగడు" బిక్కుబిక్కు మంటూ మనవి చేసింది రంగడు.

ఆ పేరు వినగానే కిట్టీకి రంగడంటే చచ్చే జాలి వేసింది! పాపం బొత్తిగా కల్చరులేనట్లుంది. ఏ జేబులు కొట్టే వాడు పెట్టాడో! ఆ ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుకి తగ్గట్టు ఆ పేరు మోడు పాపం! అనుకుంది.

కిట్టీ క్షణకాలం ఆలోచించింది!

"నేను చెప్పినట్లు వింటే..."

వింటానన్నట్లు బుద్ధిగా తోక వూపింది రంగడు.

"అయితే విను! ముందా పేరు మార్చు!"

"ఊఁ!" అన్నట్లు మరోసారి తోక వూపింది.

"ఇవాళ్టి నుంచి భోజనానికి ఇబ్బంది పడకు! ఆకలేసినప్పుడు మొహమాట పడక వచ్చేయ్! నాతో మంచిగా ఉన్నంతవరకు నీకే ఆందోళనా అవసరంలేదు. మాధవరావు మాకు ఒకటో రకం వంటవాడు!"

వాసన బట్టి ముందే గ్రహించానన్నట్లు ముక్కు ఎగరేసింది రంగడు.

"శ్రద్ధగా విను! ఆ కొట్టే దాన్ని గడియారం అంటారు. ప్రొద్దుటికి పన్నెండు కొడుతుంది. ఓ అరగంట రెస్టు తీసుకుని మరొకటి కొడుతుంది. అప్పుడు మాధవరావు వచ్చి ఈ తలుపు తీసి క్లబ్‌కి పోతాడు. అప్పుడు నాలుగు మెతుకులు తినేసి పో! పాపం, చాలా ఆకలిగా ఉన్నట్లున్నావ్! అందాకా అనూహ్యం విశ్రాంతిగా కూర్చో!" ఉపన్యాసం ముగించి వంటింట్లోకి నిష్క్రమించింది కిట్టీ.

ఆ వైపు కమానుకు అనాయాసంగా చూసి, ఆదేశించిన తోట వాకిటి వేపు కదుల్కుంది రంగా.

ఆ సాయంత్రానికి రంగా ఆగమనం మాధవరావు లోని ఆత్మవిశ్వాసాన్ని కొంతవరకూ సడలించిన మాట వాస్తవమే కాని, సంవత్సరాది పూటా కొంత నిరి పెట్టుకున్న ముహూర్తం, దుఃఖకరం కాకపోవటం అతనిలో ఏదో ఆశ మిణుకు మిణుకు మిణుకు మంటూ మెరిసింది.

* * *

కాలగర్భంలో మరో కొన్ని రోజులు గడిచిపోయినై!

స్వయం పాకపు బందీగా మాధవరావు తనూ మారే ఉన్నాడు!

# కిట్టీ

కిట్టీకి రంగాకీ మధ్య స్నేహలత పెనవేసుకు పోయింది!

ఆ రోజు—

శుక్రవారం సాయంత్రం మాధవరావు చాలా హుషార్‌గా ఉన్నాడు. గబగబా వంట పూర్తి చేసి, పాలగిన్నె మీద భద్రంగా మూతపెట్టి కిటికీలన్నీ జాగ్రత్తగా వేశాడు. ఆ పైన ప్రతిదీ పదిలంగా వుందని ఒకటికి పదిసార్లు రూఢి చేసుకుని వంట గదికి తాళం వేశాడు. ఆ పైన క్షణంలో "స్మార్ట్"గా తయారై ఈలవేస్తూ సినిమాకి బయల్దేరాడు. ఇంత హుషార్‌లోనూ, అతను ఇంటికి బయట తాళం కూడా వేయటం ఆరోజు మరువలేదు.

అలా మరుపుకపోటమే రంగాకి తీవ్రమైన ఆందోళన కల్గించింది! బయటికి పోవటానికి ఎట్టి అవకాశం కోసం ఎదురు చూస్తూ మంచం కింద నక్కి కూర్చున్న రంగాకిది పిడుగుపాటు లాంటి ఆఘాతాన్ని కల్గించింది. ఒక్కొక్కసారి జీవుడేది కావాలని కోరుకుంటాడో అది తీరా జరిగిన పిదప దానికి బాధ పడుతుంటాడు. పాపం రంగాకి కూడా అలాటి బాధే వేసింది. తను మాధవరావు కంట బడి వుంటే ఎంత బాగుండేది? నిజానికి తనని తోమ పెట్టి తలుపు వేయటానికి అతని మనసు కూడా ఒప్పుకుని ఉండేది కాదు ప్చ్! కానీ ఏం లాభం?

"ఇప్పుడు బయటికి పోవటం ఎలా?" ఉండబట్టలేక కిట్టీని అడిగింది రంగా.

"ఛీ, ఛీ! భయపడతావేంటోయ్ రంగా! కొత్త కబుర్లు చెప్పు" కిట్టీ మందలించింది.

"ఏం చెప్పను?"

"ఏమిటా చెప్పడంటూ ప్రశ్నే? వెర్రిమొహమా" కిట్టీ హేళన చేస్తూ కోపపడింది.

ఇక్కడ మాత్రం ఒక సంగతి ఒప్పుకోక తప్పదు! మునుపటి రంగడికి కల్చర్ లేకపోతే పోవచ్చు గాని ఇప్పటి రంగాకి మాత్రం అలాంటి మాట అంటే సహించలేనంత కల్చర్ వచ్చింది. అందుకే కిట్టీ మాటలకి రంగాకి పిచ్చి కోపం వచ్చింది.

"గుర్ర్!" మని కిట్టీకి వార్నింగ్ ఇచ్చింది. ఉన్నట్టే మీదికి దూకింది. అయితే చురుకుగా దూసుకొచ్చిన మేటర్ పెట్టునే తప్పుకున్న కిట్టీ రంగాని మహాయాసంగా తప్పుకుంది. దానితో రంగాకి మరీ ఒళ్ళు మండిపోయింది. కిట్టీ వెంటబడి తరిమింది. తప్పిస్తూ, ఏడిపిస్తూ రంగాను ఇల్లంతా తిప్పింది కిట్టీ. ఇలాటి పరుగులోనూ, రకరకాల వస్తువుల మీద నుంచి అది లాఘవంగా ఎగురుగెంతి పోతున్నప్పుడు, తరుముతున్న రంగా వాటన్నిటినీ పడదోసుకుంటూ దాని వెర్రిపి, చురుకుని ప్రదర్శించకుండా ఉండలేక పోయింది.

కొద్దిసేపటికి రంగా పట్టుదలకి ప్రతిఫలం లభించినంత పనయింది. టేబుల్ మీద నుంచి దూకబోయి మూతి పేసాని కిట్టీ క్రిందకు తోసేసినప్పుడు రంగా అరంగుళం దూరంలోకి వచ్చింది. కానీ ఏంలాభమని ఆత్రమున్నది పనికిరాదు. ముందుకు దూకబోయి, తటాలున [illegible] తో [illegible]

అరిచా పడింది రంగా.

రంగాకి మెడ బెణికింది. కిట్టీ కోపం ఎక్కువ వచ్చింది. రంగా కోపం పట్టలేకపోయింది. దాని దద్దరిల్లేటట్టు అరిచింది. అంతటితో కసి తీరని మాధవరావు ఎక్కువిడిచి దుప్పటి చింపేయబోయింది.

చింపేయబోయిన రంగా ఆశ్చర్యంతో క్షణకాలం కొయ్యబారిపోయింది.

కోపం ఇట్టే జారిపోయింది.

మాధవరావు దుప్పటి చాలా రుచిగా వుంది.

ఇంతవరకూ వంటగది బయట కూడా అన్ని వస్తువులు అంత రుచిగా వుంటాయని గుర్తించలేనందుకు పశ్చాత్తాపంతో కుమిలిపోయింది. ప్రాయశ్చిత్తంగా, దాని రుచిని చెప్పుకున్న గుర్తుగా ఓపిక ఉన్నంతవరకూ దానిని నమలడం చేసింది. ఆ పైన ఏ వస్తువులో ఏ పాటి ఉందో ఎవరూ చెప్పలేని గదిలో ప్రతి వస్తువుని జాగ్రత్తగా రుచి చూసి నచ్చిన వాటిని ఆరగించటానికి యథాశక్తి ప్రయత్నం చేసింది.

* * *

ఆరాత్రి పదిగంటలకి, విప్పేసిన మొండి చీపురు లాంటి తన రూమ్‌లోకి మాధవరావు అడుగు పెట్టేసరికి—

అతికష్టం మీద గుర్తుపట్టగలిగిన తన పక్క మీద రంగా సొమ్మసిల్లి నిద్రపోతోంది. కిట్టీ దొంగచాటుగా చూస్తూ నిష్క్రమిస్తోంది.

ఆ క్షణంలో మాధవరావుని ఆవహించింది వైరాగ్యమో, ప్రశాంతతో గాని అతను రంగాని ఎత్తుకుని తట్టి లేపి సగౌరవంగా బయటికి సాగనంపాడు. ఆపైన హోటల్ వాణ్ణి పిలిచాడు.

"హోటల్ వాడా. కాస్త నువ్వే దేవుడివి! పెట్టు ఏ గడ్డి పెట్టు! నీకు నచ్చినట్టు పెట్టు!" అనుకున్నాడు.

అంతేకాక "మహిళా లోకమా! జ్ఞాన నేత్రం తెరుచుకుంది. నీ హక్కుల్ని దురాక్రమణ చేయగలిగిన సమర్థత నాకు లేకపోయింది. స్మ్యార్ చాచేశాను, నువ్వు మీసాల పెంచినా నీ హక్కుల జోలికి రాను నీ కిదే నా నమోవాకములు!" అని రెండుచేతులూ జోడించాడు మాధవరావు.

* * *

సరిగ్గా మూడువారాలకి ఎట్టెదుట [illegible] పాణిగ్రహణ క్షణాన—

"రాధా!" అని మృదువుగా పిలిచాడు మాధవరావు.

కొన్ని క్షణాలకైనా సమాధానం రాకపోయేసరికి అతని పెదవులు లేత గులాబీ రేకుల్లాంటి ఆమె పెదవులు పువ్వు మెత్తగా తాకించ చేసి,

"వ్వా..."

"నీకు పిల్లి ఇష్టమంటే నమ్మకమేనా?" సమాధానం కోసం ఆగకుండా తనే చెప్పేశాడు.

"నాకు మాత్రం లేదు!"

అదే నిజమైతే స్త్రీల మీద నాకింత గౌరవమూ కలిగేది కాదు, కొత్త సంవత్సరం నాకీ ఆనందమూ తెచ్చేది కాదు! ఆ మాటా చెప్పేవాడేగాని ఆమె పక్కప్పుడే అందాన్ని ఆస్వాదిస్తున్న అతని పెదవులకి పని లేకపోయింది. ●